# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 31 అక్టోబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




**జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఉధృతం**



## భారత రాష్ట్ర సమితిని గెలిపించాలని భాజపా కుట్ర

**హైదరాబాద్:** ఏదో ఒక రకంగా భారత రాష్ట్ర సమితిను గెలిపించాలనే కుట్రలో భాగంగా హైదరాబాద్ బిడ్డ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోకుండా అడ్డుకోవాలని భాజపా ప్రయత్నిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. “దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన క్రీడాకారుడు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవద్దని ఈసీకి భాజపా నాయకత్వం లేఖ రాయడం తగదు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితిను గెలిపించే ప్రయత్నంలో భాగంగానే భాజపా ఈ లేఖ రాసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను గెలిపించాలనే తాపత్రయంతోనే భారత రాష్ట్ర సమితి ఓట్లన్నీ వేయిస్తే 8 సీట్లు ఆ పార్టీకి వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎన్నికలో తానెటూ గెలవదని అత్యంత బలహీనమైన అభ్యర్థిని.. బాగా ఆలస్యంగా భాజపా ప్రకటించింది. అజారుద్దీన్‌తో ప్రమాణస్వీకారం చేయించకుండా గవర్నర్‌పై భాజపా ఒత్తిడి తెస్తోంది. గవర్నర్ ఆ ఒత్తిళ్లకు లొంగరు.కానీ భాజపా చాలా వరకూ ఆ ప్రయత్నాలు చేస్తోంది. వారికి మేలు జరుగుతుంటే ఒకలా, అవతలివారికి నష్టం చేయాలనుకుంటే మరోలా భాజపా కార్యకలాపాలు నిర్వహించడాన్ని అందరూ గమనిస్తున్నారు. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే మైనార్టీలంతా కాంగ్రెస్‌కు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటారని భాజపా నేతలు ఈ కుట్ర చేస్తున్నారు. ప్రమాణ స్వీకారం జరిగే రాజ్‌భవన్ ప్రాంతంలో ఎన్నికల నియమావళి అమల్లో లేదు. గతంలో రాజస్థాన్‌లో కరన్‌పుర్ ఉపఎన్నిక సందర్భంగా అక్కడ పోటీచేసే అభ్యర్థినే మంత్రివర్గంలో తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి మర్చిపోయారా? ఇక్కడ ఎన్నికలో అజారుద్దీన్ పోటీకూడా చేయడం లేదు. భారత రాష్ట్ర సమితిను భాజపాలో కలిపే ప్రయత్నాలు చేస్తున్నారని కవిత గతంలో చెప్పారు. ఆ పరిస్థితులు నిజమే అనేలా ఈ రోజు భారత రాష్ట్ర సమితికు మేలు జరిగేలా భాజపా వ్యవహరిస్తోంది. మంత్రివర్గ సమావేశంలో ఏదో జరుగుతోందని అవగాహనలేని కొందరు ఏదో మాట్లాడుతుంటారు. మంత్రివర్గ సహచరుల మధ్య సంపూర్ణ అవగాహన, తీసుకోవాల్సిన నిర్ణయాల పట్ల నిబద్ధత ఉంది. తుపానుపై అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తం చేసి జాగ్రత్తలు తీసుకోబట్టి పెద్దగా ప్రాణనష్టం లేకుండా చూశాం. పరిపాలనాపరంగా మేం చేయాల్సిందంతా చేసినా ప్రకృతి విపత్తులతో కొంతనష్టం జరుగుతుంది. బాధితులకు ఏ రకంగా సాయం చేయాలనేదానిపై మానవతా దృక్పథంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది” అని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పార్టీ నాయకుడు చరణ్‌కౌశిక్ యాదవ్ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం లత్తీపూర్ వద్ద ధ్వంసమైన శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి

# ఓరుగల్లు కన్నీరు.. ఖమ్మం మున్నేరు..

- రెండు నగరాలను ముంచెత్తిన వరద
- 24 గంటలు దాటినా నీళ్లలోనే కాలనీలు
- పునరావాస కేంద్రాలకు ముంపు బాధితులు
- రాష్ట్రవ్యాప్తంగా 12 మంది మృతిబీ నలుగురి గల్లంతు
- 4.47 లక్షల ఎకరాల్లో పంటలు జలార్పణం
- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల పరిస్థితి దయనీయం

3లో..

రెండురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతాలన్నీ తీవ్ర నష్టాలను చవిచూశాయి. వాగులు, వంకలు పొంగి.. వరద పోటెత్తడంతో అన్ని పంటలు నీటిపాలయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతుల దుఃఖం చెప్పనలవి కాకుండా ఉంది. పల్లె, పట్నం తేడా లేకుండా రహదారులన్నీ ధ్వంసమయ్యాయి.

## మైనార్టీ ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి



‘మాకు జీతాలు రూ.12 వేలే ఇస్తున్నారు...

పెంచేలా చూడండి’ అంటూ ఉప ఎన్నిక ప్రచారంలో కిషన్‌రెడ్డిని కోరుతున్న

పారిశుధ్య కార్మికులు

హైదరాబాద్:మైనార్టీ ఓట్ల కోసమే ఎమ్మెల్యే కాని అజారుద్దీన్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిని చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని విస్తరించడంపై ప్రజలు ఆలోచించాలన్నారు. గురువారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కిషన్‌రెడ్డి మాట్లాడారు. “అజారుద్దీన్ దేశానికి సేవ చేశారా? అయితే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓడించారు? ఆయనపై అనేక కేసులున్నాయి. దేశ గౌరవానికి భంగం కలిగించిన వ్యక్తిని గవర్నర్ కోటాలో కాంగ్రెస్ ఎలా ఎమ్మెల్సీని చేస్తుంది? మజ్లిస్ పార్టీని ప్రసన్నం చేసుకునేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు ప్రయత్నిస్తున్నాయి. ఒవైసీ సోదరులపై ఈగ వాలకుండా ఈ రెండు పార్టీలు కాపు కాస్తున్నాయి. మజ్లిస్ పార్టీ తమ గుర్తుపై ఎందుకు పోటీ చేయడం లేదో, ఎవరి సూట్‌కేసులకు అమ్ముడుపోయిందో చెప్పాలి. గతంలో మజ్లిస్‌తో కలిసి భారత రాష్ట్ర సమితి ఎలాంటి అరాచకాలు కొనసాగించిందో, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడా అదే చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిస్తే భారత రాష్ట్ర సమితిలో చేరతారు.. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు గెలిస్తే కాంగ్రెస్‌లో చేరతారు. భాజపా ఒక్కటే దేశ సంక్షేమం, గౌరవం కోసం పనిచేసే పార్టీ. జూబ్లీహిల్స్ ఎన్నికలో మంత్రులకు డివిజన్లు కేటాయించారు. వీరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తూ ఇతర పార్టీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు సర్వేలు చేశామని చెబుతూ..తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దుబ్బాక, హుజూరాబాద్‌లో మాదిరే భాజపా జూబ్లీహిల్స్‌లోనూ గెలుస్తుంది.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



2లో..

వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు.



2లో..

## పిల్లల ప్రాణాలతో చెలగాముద్దు: సజ్జనార్

వర్షంలోనూ పిల్లల చదువుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్ రూల్స్ నేర్పించడంలో ఎందుకు ఉండడం లేదన్నారు.



2లో..

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

తనచూ పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం



2లో..

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు



హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను పంపించండి

తక్షణ సహాయక చర్యలకు పడవలను పంపించాలి

వరదల్లో చిక్కుకున్న వారికి డ్రోన్ల సాయంతో ఆహారం

సీఎస్, డీజీపీకి ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

# వరంగల్ ముంపు ప్రాంతాల్లో పోలీస్ సేవలు

**హైదరాబాద్:** వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగిం చుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని అన్నారు. వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది.



2లో..

## మా రెండేళ్ల పాలన గురించి కాదు

పదేళ్లలో మీరేం చేశారో చెప్పండి

కెటిఆర్ విమర్శలకు మంత్రి వివేక సవాల్



2లో..

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

యాదాద్రి భువనగిరి: తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం, రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..' చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్ద బోతున్నాం. చౌటుప్పల్ చెరువుకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరద నీటిని డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందని తెలిపారు. ఞార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాను. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా. నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు అంటూ కామెంట్స్ చేశారు.

## మా రెండేళ్ల పాలన గురించి కాదు

హైదరాబాద్: రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి వివేక్ అన్నారు. బీఆర్ఎస్ రాజకీయ కుట్రతో కాంగ్రెస్ ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పేదల పక్షాన నిలబడే వ్యక్తిని కాబట్టే అధిష్టానం తనను ఇంచార్జిగా నియమించిందని అన్నారు. షేక్ పేట్ డివిజన్ అభివృద్ధి చెందలేదంటే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ప్రశ్నించాలని అన్నారు మంత్రి వివేక్. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేశారని... పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలని అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని.. పదేళ్లలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని మండిపడ్డారు.ముస్లిం మైనారిటీ నుండి గతంలో మహమూద్ అలీ మంత్రిగా పని చేసారని.. ఆయన ముస్లిం సమాజానికి ఏం చేయలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అజారుద్దీన్ ని మంత్రి చేస్తోందని.. ఎమ్మెల్సీగా ముస్లిం మైనారిటీ వ్యక్తికి అవకాశం ఇస్తే బీఆర్ఎస్ అడ్డుకున్నారని అన్నారు మంత్రి వివేక్. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. బీఆర్ఎస్ కు ఓటేస్తే.. బీజేపీకి వేసినట్లేనని అన్నారు. ఇంకా మూడేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. కాంగ్రెస్ వల్లే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ గతంలో హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు మంత్రి వివేక్. 28 రాష్ట్రాల్లో( దొడ్డు బియ్యం ఇస్తున్నారని.. సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు మంత్రి వివేక్.

## తుపాన్‌తో వరిపంటకు తీవ్ర నష్టం

అమరావతి: తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయం తో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలన్నారు. 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే అబద్ధాలు ప్రచారమా

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

విజయవాడ:రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉంటే.. గదిలో కూర్చొని జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి.. సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మొంథా తుపాను నేపథ్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు, వెంట్రుపగడలో మంత్రి పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. కేవలం విమానం లేదన్న సాకుతో బెంగళూరు నుంచి రాని వ్యక్తి.. గదిలో కూర్చొని విష ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పంటల బీమాపై జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. దమ్ముంటే టెలీకాన్ఫరెన్స్‌లో చేసిన వ్యాఖ్యలపై జగన్ చర్చకు రావాలి. వాస్తవ నివేదికలతో మేం కూడా చర్చకు వస్తాం. గత ప్రభుత్వం 40? కూడా చేయని ఈ-క్రాప్‌ను మేం 95శాతం చేశాం. మామిడికి కేజీకి రూ.4 ఇచ్చి రూ.300 కోట్లు ఖర్చు పెడితే.. మామిడి రైతులను పట్టించుకోలేదని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బీమా వాటా చెల్లించలేదని సాక్షాత్తు అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి బహిరంగంగా చెప్పారు. రైతుల ప్రతి విషయంలోనూ అబద్ధాలు ప్రచారం చేస్తూ.. వైకాపా నేతలు అభాసుపాలవుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?



హైదరాబాద్ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలని పిలపునిచ్చారు. 6 గ్యారంటీలు ఇస్తామని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా? ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా సోయి లేదా? అని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన పడుతున్నరన్నారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా? అధ్యాపకులకు జీతభత్యాలు, అ÷-దదె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఫీజు బకాయిల కోసం ఎందాకైనా పోరాడాన్నారు. కాలేజీలు, విద్యార్థుల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.

## చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ



విజయవాడ: ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించగలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

**ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఉధృతం

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీ ప్రచారం**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రులు ప్రచారం చేపట్టారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీ కృష్ణనగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు ఓ హోటల్‌లో దోసెలు వేసి సందడి చేశారు.ఇకపోతే బిఆర్ఎస్ కూడా ప్రచారం ఉధృతం చేసింది. మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి.. బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని బోరబండ డివిజన్ ఇంచార్జ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్‌లో మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షితలతో కలిసి కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొథా తుఫాన్‌తో రోడ్లకు దెబ్బ

**334 లోకేషన్స్‌లో 230 కి.మీ ధ్వంసం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**



హైదరాబాద్:మొంథా తుఫాను ప్రభావంతో తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. తాజాగా తుఫాన్ ఎఫెక్ట్స్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడారు. నిన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకేపీ సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలి. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా.. మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి.. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తాను ముంబై వెళ్లి మరి కలిసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను.. తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి రిక్వెస్ట్ చేస్తున్నాం.' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## పిల్లల ప్రాణాలతో చెలగామొద్దు: సజ్జనార్



హైదరాబాద్: ఒక చేతిలో గొడుగు, మరో చేతిలో హ్యాండిల్ పట్టుకొని ఓ ద్విచక్రవాహనదారుడు ప్రమాదకర రీతిలో పిల్లలను స్కూలుకు తీసుకెళ్లిన ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పందించారు. గుడిమల్కాపూర్‌లో ఓ వ్యక్తి చిన్నారులను బైక్‌పై ప్రమాదకరంగా తీసుకెళుండటంపై 'ప్రమాదమని తెలిసీ ప్రాణాలతో చెలగాటం ఆడడటంపై ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇలా బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు పట్టు తప్పితే బాధ్యులెవరని ప్రశ్నించారు. వర్షంలోనూ పిల్లల చదువుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్ రూల్స్ నేర్పించడంలో ఎందుకు ఉండడం లేదన్నారు. ఇలా ప్రమాదకర ప్రయాణం చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చలగాటమాడొద్దని సూచించారు. ప్రజలంతా ఆలోచించాలని, ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన**



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

# ఆశ్రమ పాఠశాలల సమస్యలపై.. "టీపీటీఎఫ్ ఆందోళన బాట".

- మూడు దశల్లో ఉద్యమ కార్యాచరణ.
- విద్యార్థులు, టీచర్ల ఇబ్బందుల పరిష్కారమే ప్రధాన అజెండా.
- నవంబర్ 12, 13న పాఠశాలల ముందు ధర్నాలు.
- నవంబర్ 24న ఐటీడీఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు.
- టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ వెల్లడి.



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, విద్యార్థులు, టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ మూడు దశల ఉద్యమ కార్యచరణ చేపట్టింది. ఈ మేరకు గురువారం గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఏం. దిలీప్ కుమార్ కు టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయ్న తిరుపతి ప్రత్యక్ష నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చకినాల అనిల్ కుమార్ నన్నెబోయిన తిరుపతి లు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించాలని అధికారుల, ప్రజా ప్రతినిధుల కు అనేకమార్లు ప్రాతిధ్యం చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్న సందర్భంలో సమస్యల పరిష్కారానికి అనివార్యంగా మూడు దశల ఉద్యమ కార్యాచరణను తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవంబర్ 12, 13న పాఠశాలల ముందు, నవంబర్ 24న ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు.

**ప్రధాన డిమాండ్ ఇవే...**

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కాంటాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేలును వర్తింపజేయాలని, అన్ని పాఠశాలలకు ఫ్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు సర్వీస్ పర్సన్ లను నియమించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలకు ప్రత్యేకంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసుకు పోస్టులను మంజూరు చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలకు డిజిటల్ బోధనోపకరణాలు, సైన్స్ పరికరాలు మరియు కంప్యూటర్ ల్యాబ్లను మంజూరు చేయాలన్నారు. నాన్ బోర్డర్ విద్యార్థులకు యునిఫాం, పాఠ్యపుస్తకాలు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని ఈ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వారు వివరించారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.



**కలెక్టర్ కు బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకుల వినతి.**

**పాల్గొన్న ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జిల్లాలో అకాల వర్షాల వల్ల తడిసిన మరియు రంగు మారిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్య నారాయణ, రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో లక్షల ఎకరాల్లో కోసిన వరి పంటను రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచగా, కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం మరియు ప్రారంభమైన కేంద్రాల్లో కూడా వడ్ల కుప్పలు లేపకపోవడం వలన, ఇటీవలి భారీ వర్షాల కారణంగా రోడ్లపై, కల్లాల వద్ద ఉన్న ధాన్యం తడిసి రైతులు నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తడిసిన ధాన్యాన్ని మాయిశ్చర్ కంటెంట్ కారణంగా తిరస్కరించకుండా, బాయిల్ రైస్ మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రంగు మారిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. భవిష్యత్తులో అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను రక్షించేందుకు ప్రభుత్వం టార్పాలిన్లను ఉచితంగా లేదా సబ్సిడీతో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశాయి బ్రదర్స్ కంపెనీపై కలెక్టర్ కు పిర్యాదు.

**బీడీ కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నరని ప్రజా సంఘాల ఆగ్రహం.**

**ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్ :**

బీడీ కార్మికులను దోపిడీ చేస్తున్నా దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు. బీడీకార్మికులను దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం ఆర్థికంగా దోపిడీ ఎలా చేస్తుందో వివరించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ ను కోరారు. ఈసందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి. ప్రభాకర్, మాజీ జడ్పి చైర్మన్ విట్టల్ రావు, సీనియర్ కార్మిక నాయకులు ఏఎస్. పోశెట్టి, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తదితరులు మాట్లాడారు. కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దేశాయి బ్రదర్స్ బీడీ యాజమాన్యం విచ్చలవిడి ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని, వారిపై చట్టరిత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలను అమలు చేస్తున్నట్లు అగ్రిమెంట్ చేసుకుని దొంగ చాటుగా రూ" 10 చొప్పున కట్ చేస్తు లక్షల మంది బీడీ కార్మికులను చట్ట వ్యతిరేకంగా దోచుకుంటున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ కంపెనీలో సుమారుగా 70 వేలకు పైగా పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతంకి చెందిన మహిళా కార్మికులే ప్రధానంగా పనిచేస్తున్నారని, వీరి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని యాజమాన్యం నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ప్రతి రోజు సుమారుగా ఏడు నుండి పది లక్షల వరకు, సంవత్సరానికి రూ" 200 కోట్ల పైన బీడీ కార్మిక నుండి డబ్బులు దండుకుంటున్నారనీ వివరించారు. డబ్బుల దోపిడీతో బీడీ కార్మికులకు జీరో మాల్, నాసిరకం తినుబండారాలను అంటగడుతూ విక్రయిస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు చోద్యం చూస్తున్నారు ఆరోపించారు. వేయి బీడీలకు సరిపోయే ఆకు తంబాకు దారం ఇవ్వకుండా నాసిరకం ఆకు తంబకు ఇస్తూ మరో రకమైన దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ తమ దోపిడిని ఆపే వరకు అంచెలంచలుగా తమ పోరాటని ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, నాయకులు ఎం. ముత్తేన్న, సత్తేవ్వ, ఎం. అనిస్, బి. బాబన్న, ఎం సాయిరెడ్డి, ఎన్. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ నివారణకు తనిఖీలు నిర్వహించాలి.

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.**




**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 30**

: ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఈ దిశగా కల్తీ ఆహార పదార్థాలను నివారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఆహార కల్తీ నిరోధక శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హోటళ్ళు, రెస్టారెంట్లు, మాల్స్, టిఫిన్ సెంటర్స్, ఆహార పదార్థాల విక్రయశాలలు, దుకాణాలు తదితర వాటిని క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ముఖ్యంగా అధిక జనాభా కలిగి ఉండే నిజామాబాద్ నగరంతో పాటు, బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే రీతిలో కలుషిత ఆహార పదార్థాలను తయారుచేసే, విక్రయించే వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజన పదార్థాలలో కూడా కల్తీని నిరోధించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తించిన సమయంలో వాటిని సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపాలని, వాటి నివేదికల ఆధారంగా కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలు, వ్యాపార సంస్థలు తగిన అనుమతులు కలిగి ఉన్నాయా అన్నది పరిశీలిస్తూ, నిర్ణీత గడువును అనుసరిస్తూ వాటిని రెన్యువల్ చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఆహార కల్తీ గురించి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి దాడులు నిర్వహించాలన్నారు. పూర్తి పారదర్శకంగా, ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారిణి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు కన్నీరు.. ఖమ్మం మున్నేరు..

వరంగల్: ఓరుగల్లు ఘొల్లుమంది.. ఖమ్మం కుదేలైంది.. ఉమ్మడి నల్గొండ జిల్లా వణికిపోయింది. కందనూలు ప్రాంతం కన్నీరుమున్నీరైంది. ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలను ఎడాపెడా ముంచెత్తిన మొంథా తుపాను ఫలితమిది. రెండురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతాలన్నీ తీవ్ర నష్టాలను చవిచూశాయి. వాగులు, వంకలు పొంగి.. వరద పోటెత్తడంతో అన్ని పంటలు నీటిపాలయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతుల దుఃఖం చెప్పనలవి కాకుండా ఉంది. పల్లె, పట్నం తేడా లేకుండా రహదారులన్నీ ధ్వంసమయ్యాయి. చారిత్రక ప్రసిద్ధి పొందిన వరంగల్ నగరాన్ని చుట్టూ ఉన్న చెరువులు, వాగుల వరద చుట్టుముట్టగా.. ఖమ్మం నగరాన్ని మున్నేరు ముంచేసింది. నల్గొండ జిల్లాలో డిండి ప్రాజెక్టు వరదతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఇటు ఉమ్మడి నల్గొండ, అటు నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితుల తండాలు పూర్తిగా జలదిగ్బంధమైపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు, వరదల నేపథ్యంలో జరిగిన దుర్ఘటనల్లో 12 మంది మృతి చెందారు. నలుగురు గల్లంతయ్యారు. సుమారు 4.47 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు అంచనా వేశారు. చాలాచోట్ల రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి.మొంథా తుపాను ప్రభావిత వర్షాలు ప్రధానంగా వరంగల్, ఖమ్మం నగరాలను తీవ్రంగా నష్టపరిచాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని చాలా కాలనీల్లో ఇళ్లలోకి బుధవారమే నీరు చేరగా.. రెండో రోజు కూడా వస్తువులు బురదనీటిలో నానుతూ.. బియ్యం, ఉప్పులు, పప్పులు, దుస్తులు పాడైన పరిస్థితులు కళ్లకు కడుతున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు నీటిలో నానిపోవడంతో మొరాయిస్తున్నాయి. బుధవారం 45 కాలనీలను వరద నీరు ముంచెత్తగా గురువారం నాటికి 25 కాలనీల్లో ఇంకా నీళ్లు ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరంగల్–హనుమకొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులైన హంటర్ రోడ్డు.. ములుగు క్రాస్ ప్రాంతాల్లో భారీగా వరదనీరు నిలిచిపోవటంతో రాకపోకలు నిలిపేశారు. భీమారం ఏరియా, వడ్డేపల్లి, కేయూసీ 100 ఫీట్ రోడ్డు, కాపువాడ, శివనగర్, పెద్దమ్మగడ్డ, జవహర్‌నగర్, బీఆర్‌నగర్, గాంధీనగర్, సమ్మయ్యనగర్, అలంకార్ కూడలి తదితర ప్రాంతాల్లోని కాలనీల్లో వరదనీరు నిలిచి ఉంది. భద్రకాళి ఆలయానికి వెళ్లే రోడ్డు మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నీట మునిగిన కాలనీల్లో అధికారులు బోట్ల ద్వారా సహాయ చర్యలు చేపట్టారు. 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి.. రెండు వేల మందికి ఆశ్రయం కల్పించారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి, ఇరు జిల్లాల కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి విశ్వనాథ కాలనీ శివారులో దేవాదుల ప్రధాన కాలువకు గండి పడింది.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యం

హైదరాబాద్: నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల బరిలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అయితే ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించి.. తమ సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ స్థానాన్ని మళ్లీ కైవసం చేసుకోవాలని కృత నిశ్చయంతో ఉంది. అందుకోసం ఈ అసెంబ్లీ స్థానం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మాగంటి గోపినాథ్ గెలిచారు. అనారోగ్య కారణంగా ఆయన జూన్‌లో మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భార్య సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించింది. అలాగే బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని బరిలో నిలిపింది. గత ఎన్నికల్లో ఆయన ఇదే స్థానం నుంచి గెలిచి మూడో స్థానంలో ఆయన నిలిచిన విషయం విదితమే. మరో వైపు ఈ నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపుపై మైనార్టీల ఓట్లు అధిక ప్రభావం చూపిస్తుంది. కానీ రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ముస్లిం మంత్రి ఒక్కరు కూడా లేరు. దీనిని ప్రతిపక్ష బీజేపీ

, బీఆర్ఎస్ పార్టీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి వేళ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఏడాది చివరిల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అజారుద్దీన్ బరిలో నిలిచి.. రెండో స్థానంలో నిలిచారు. ఈ నేపథ్యంలో అజారుద్దీన్‌తోపాటు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కొదండరామ్‌ను గవర్నర్ కోటాలో శాసనమండలికి పంపాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన దస్త్రాన్ని గవర్నర్‌కు పంపింది. కానీ దీనికి గవర్నర్ ఆమోదం లభించలేదు. దీంతో అజారుద్దీన్‌కు తొలుత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. దీనికి బీఆర్ఎస్, బీజేపీలో మోకాలడ్డుతున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నవంబర్ 11వ తేదీన జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెలువడనున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు బీజేపీ ఎత్తులు వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు.

# 6న ఐపిఆర్ పై ఆన్లైన్ కార్యశాల

**- టియులో కరపత్రం ఆవిష్కరణ.**



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

తెలంగాణ విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 6న జరిగే ఐపిఆర్ అంతర్జాల కార్యశాల కరపత్రంను తెయు విసి ఆచార్య టి. యాదగిరిరావు గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో విద్యార్థులు మరియు పరిశోధక విద్యార్థులు 'మేధో సంపత్తి హక్కులు, పేటెంట్' పై జరిగే ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యశాలకు రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ కు చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ సూర్యవంశీ కీలకోపన్యాసం ఇస్తారన్నారు. కార్యాశాల నిర్వాహకులు వృక్షశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హాలీం ఖాన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు. వర్తమాన సమాజంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ పెటెంట్స్ అండ్ డిజైన్ ఫిల్లింగ్ అనే అంశంపై జరిగే ఈ కార్యాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. అరుణ, ఆచార్య బి. విద్యావర్ధిని, డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ వి. జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా (ం÷ఖబరజా। ఐరజీనినిజీ) శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ (ఖసజీబజీనిబిర ÷ఎజీసపజీ) మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు




# రాజమౌళి-మహేశ్‌బాబు కాంబో

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్ఎస్ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహిస్తున్నారు రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సినిమాలు మొదలుపెట్టేముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఈవెంట్ నిర్వహించడానికి కారణం ఏంటి అనేది మాత్రం తెలియదు. నవంబర్ 15వ తేదీ జరగాల్సిన ఈవెంట్‌కు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభమైనట్లుగా సమాచారం

# నా నటనకు రిటైర్మెంట్ లేదు

మాస్ జాతర హీరో రవితేజ

'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు.ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.







# వశిష్ట మల్లిడిని లైన్‌లో పెట్టిన రవితేజ

టాలీవుడ్ యాక్టర్ రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులు, ఫాలోవర్లను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. భాను బోగవరపు డైరెక్షన్‌లో నటిస్తోన్న మాస్ జాతర నేటినుంచి థియేటర్లలో సందడి చేయనుంది. రవితేజ మరోవైపు కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్‌టీ 76 ప్రాజెక్ట్‌ను
కూడా లైన్‌లో పెట్టగా.. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలు విడుదల కాకముందే రవితేజకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రవితేజ ఈ సారి చిరంజీవి డైరెక్టర్‌తో సినిమా చేసే ఎ÷-లాన్ చేస్తున్నాడన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. బింబిసారతో సూపర్ హిట్ అందుకుని ప్రస్తుతం చిరంజీవితో విశ్వంభర తెరకెక్కిస్తున్న వశిష్ఠ మల్లిడి. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ ఇటీవలే రవితేజకు ఓ ఐడియా చెప్పాడని వార్తలు వస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ క్రేజీ కాంబోలో సినిమా ఒకే అవుతుందా..? అనేది ఆసక్తి నెలకొంది.ఇదిలా ఉంటే ఇప్పటికే రవితేజ, నవీన్ పొలిశెట్టి కాంబోలో సినిమా వస్తుందని.. పాపులర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈ ఇద్దరి కోసం ఓ కథ రెడీ చేశాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. మరి వశిష్ఠ డైరెక్ట్ చేయబోయేది ఈ ప్రాజెక్ట్‌నేనా..? లేదంటే సెఫరేట్ సినిమా ఉండబోతుందా..? అనేది తెలియాల్సి ఉంది.

# మార్చి 19న లాక్ చేసిన టాక్సిస్



'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# నేడు బాహుబలి: ది ఎపిక్ విడుదల

బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు.

